క్లుప్తంగా

శతాధిక వృద్ధురాలి మృతి


అఫ్జల్ బీ (ఫైల్)

చెన్నారావుపేట: మండలంలోని బోజెర్వు గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు షేక్ అఫ్జల్ బీ (105) శుక్రవారం మృతి చెందింది. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె పరిస్థితి విషమించి మృతి చెందింది. ఆమె మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన పలువురు ఆమె మృతదేహానికి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతురాలికి కూతురు యాకూబీ, నుమడు షేక్ హాజీపాషా, మనుమరాళ్లు ఉన్నారు.

పరామర్శ



ఖానాపురం: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఖానాపురం సొసైటీ డైరెక్టర్ సునీతను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. సునీతను ఎమ్మెల్యే ఆస్పత్రిలో కలిసి ఆమె కుటుంబీకులతో మాట్లాడారు. ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య, తుంగబంధం ఆర్‌బీఎస్ కన్వీనర్ వేజేళ్ల కిషన్‌రావు, వెంకటేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



నెక్కొండ: మండలంలోని గొట్లకొండకు చెందిన మాలోతు స్వామి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి స్వామి చిన్ననాటి మిత్రులు శుక్రవారం రూ.50 వేల సాయం అందించారు. స్వామితోపాటు మండల కేంద్రంలోని హైస్కూల్‌లో 2004–05 విద్యాసవత్సరంలో చదువుకున్న మిత్రులు తొలుత బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం స్వామి భార్య పద్మకు రూ.50 వేలు అందజేశారు. కార్యక్రమంలో స్వామి మిత్రులు ప్రసాద్, రఘుమోహన్, శ్రీను, రమేశ్, రాజశేఖర్, రవి, రంజిత్, ఆళ్వార్, అశోక్, వెంకటేశ్, సృజన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

శభాష్ కిష్టాపూర్ ఓటర్లు

కొత్తగూడ: మండలంలోని మారుమూల గ్రామం కిష్టాపూర్ ఓటర్లు అందరూ ఓటు హక్కును వినియోగించుకుని శభాష్ అనిపించుకున్నారు. గ్రామంలో 196 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 10 మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. వారు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు. మిగతా 186 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో అధికారులు గ్రామస్తులను అభినందించారు. అందరు ఇదే మాదిరిగా తమ హక్కును వినియోగించుకుంటే నిజమైన ప్రజాస్వామ్యం వస్తుందని చర్చ జరుగుతుంది.

వామ్మో విమానం..

కొత్తగూడ: విమానం అంటే గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇప్పటికి ఓ వింతే. శుక్రవారం మధ్యాహ్నం ఓ విమానం కొంత కింది నుంచి పోవడంతో దాని శబ్దానికి వ్యవసాయ పనుల్లో ఉన్న కూలీలు వామ్మో విమానం అంటూ ఒకింత భయానికి గురై ఆసక్తిగా తిలకించి సెల్‌ఫోన్లలో ఫొటోలు తీసుకుని ఆనందించారు.

ఎన్నికల లెక్కల్లో బిజీ

కురవి: నియోజకవర్గంలోని కురవి, సీరోలు మండలాల్లోని వివిధ గ్రామాల్లో గురువారం పోలైన ఓట్లలో ఏ పార్టీకి ఎన్ని ఓట్లు వచ్చాయో తేల్చేందుకు బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీఎస్పీ, బీజేపీ నేతలు, కార్యకర్తలు లెక్కల్లో బిజీగా గడుపుతున్నారు. గ్రామాల వారీగా పోలైన ఓట్లలో తమకంటే తమ పార్టీకి ఎక్కువ ఓట్లు వచ్చాయంటూ మాట్లాడుతూ.. ఎన్నికల్లో నిలుచున్న అభ్యర్థి మన్ననలు పొందేందుకు పోటీలు పడుతున్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం



దోర్నకల్: మండలంలోని తహసీల్దారు బంజర గ్రామంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సెర్ప్(ఐకేపీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్నేహ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐకేపీ సిబ్బంది ప్రారంభించారు. కార్యక్రమంలో సీసీ రాధ, వీఏఓ అధ్యక్షురాలు వీరలక్ష్మి, కేంద్రం ఇన్‌చార్జ్ నల్లబెల్లి హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట రూరల్ : బిట్స్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు



నర్సంపేట రూరల్ : రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న జడ్జి సాయికుమార్



అవగాహనతోనే నివారణ

- సీనియర్ జడ్జి సాయికుమార్
- ప్రపంచ ఎయిడ్స్ డే

నర్సంపేట రూరల్ : అవగాహన పెంచుకోవడం ద్వారానే సమాజంలో ఎయిడ్స్ నివారణ జరుగుతుందని స్థానిక సీనియర్ సివిల్ కోర్టు జడ్జి సాయికుమార్ తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ డేను పురస్కరించుకుని పట్టణంలోని జిల్లా ఆస్పత్రిలోని రోగులకు శుక్రవారం ఆయన పండ్లు పంపిణీ చేసి మాట్లాడారు. ఎయిడ్స్ వ్యాప్తి, నిర్మూలన పట్ల ప్రజలు అవగాహన పెంచుకుని చైతన్యవంతం కావాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ మనోజ్‌లాల్, న్యాయవాది మోటూరి రవి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బాలాజీ ఫార్మసీ కళాశాలలో ర్యాలీ

నర్సంపేట మండలంలోని లక్నెపల్లి గ్రామ శివారులోని బాలాజీ ఫార్మసీ కళాశాలలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ సిద్ధార్థ్ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్యాంసుందర్, డాక్టర్ నగేశ్, రవి, మనీశ్, తదితరులు పాల్గొన్నారు.

బాలాజీ నర్సింగ్ కళాశాల ఆధ్వర్యంలో...

బాలాజీ నర్సింగ్ కళాశాల ఆధ్వర్యంలో పట్టణంలోని వరంగల్ రోడ్డు నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సెక్రెటరీ రాజేశ్వర్‌రెడ్డి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ హరిహర్, ఏఓ సురేశ్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ భానురేఖ, అకాడమిక్ కోఆర్డినేటర్ నారాయణ, విభాగాల అధిపతులు శ్రీనివాస్, పవన్ కుమార్ పాల్గొన్నారు.


చెన్నారావుపేట : మాట్లాడుతున్న డాక్టర్ సరోజ

చెన్నారావుపేట: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతోపాటు పాపయ్యపేటలోని గుడ్‌షపర్డ్ స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సరోజ మాట్లాడారు. ఎయిడ్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎయిడ్స్ ప్రాణాంతకం కాదన్నారు. కార్యక్రమాల్లో సీహెచ్‌ఓ వెంకటేశ్వర్‌రావు, సూపర్‌వైజర్ రామెల్, స్టాఫ్ నర్స్ స్వరూపరాణి, వైద్య సిబ్బంది శివాజీ, వెంకట్‌రెడ్డి, సారియా, కవిత, పుష్ప, రమ, మంజుల, సుధ, ల్యాబ్ టెక్నీషియన్ నవీన్, గుడ్‌షపర్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ జోసఫ్ విజయ్, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శ్రావణ్‌కుమార్, హెల్త్ ఇన్‌చార్జ్ ప్రభ, వ్యాయామ ఉపాధ్యాయుడు రామచంద్రం, ఉపాధ్యాయులు గట్ల రవిందర్, రాంబాబు, శంకర్, శంకర్‌బాబు, అనిల్, శ్రీనివాస్, రాజు, మోహన్‌లాల్, తదితరులు పాల్గొన్నారు.


చెన్నారావుపేట : ర్యాలీ తీస్తున్న విద్యార్థులు



దుగ్గొండి: ర్యాలీలో వైద్యాధికారి, సిబ్బంది

దుగ్గొండి: దుగ్గొండి, కేశవాపురం పీహెచ్‌సీల పరిధిలో ర్యాలీ నిర్వహించారు. 'ఎయిడ్స్ అంటు వ్యాధి కాదు.. అంటించుకునే వ్యాధి' అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి కిరణ్‌రాజ్, సాంబయ్య, చాణక్య, రహమాన్, భాస్కర్ గౌడ్, రత్నాకర్, చక్రపాణి, రాజకుమారి, యశోద, లలిత పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో 86.13 శాతం పోలింగ్

వర్ధన్నపేట : మండలంలో మొత్తం ఓటర్లు 38,510 ఓటర్లు ఉండగా 33,171 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 86.13 శాతం పోలింగ్ నమోదైంది. వర్ధన్నపేట పట్టణంలోని 12 డివిజన్లలో మొత్తం 10,158 మంది ఓటర్లు ఉండగా 8,647 మంది ఓటు వేశారు. చెన్నారంలో 1,592, కాషగూడెంలో 420, బండౌతపురంలో 1,269, అంబేడ్కర్ నగర్‌లో 707, దమ్మన్నపేటలో 2,802, దివిటిపల్లిలో 569, రామవరంలో 1,105, కొత్తపల్లిలో 1,413, ల్యాబర్తిలో 2,324, ఇల్లందలో 4,294, కడారిగూడెంలో 644, కట్ర్యాలలో 1,885, కుమ్మరిగూడెంలో 614, ఉప్పరపల్లిలో 1662, నల్లబెల్లిలో 2,219, రాంధన్‌తండాలో 1,005 ఓట్లు పోలయ్యాయి పోలయ్యాయి.

సంగెంలో 86.83 శాతం

సంగెం: మండలంలో 86.83 శాతం పోలింగ్ నమోదైందని ఏఆర్‌ఓ రాజ్‌కుమార్ తెలి పారు. 40,224 మంది ఓటర్లలో 34,929 ఓటేశారని పేర్కొన్నారు. వెంకటాపూర్‌లో 1042, కాట్రపల్లిలో 2015, చింతలపల్లిలో 1689, కృష్ణానగర్‌లో 477, పల్లారుగూడలో 2901, మొండ్రాయిలో 2735, నార్లవాయిలో 1068, నల్లబెల్లిలో 1576, ఎల్గూర్‌రంగంపేటలో 3061, తిమ్మాపూర్‌లో 863, సంగెంలో 2309, కుంటపల్లిలో 1800, కొత్తగూడెంలో 616, గాంధీనగర్‌లో 512, గవిచర్లలో 3253, కాపులకనిపర్తిలో 1329, ఆశాలపల్లిలో 1399, రామచంద్రాపురంలో 1618, లోహితలో 1733, షాపూర్‌లో 1012, తీగరాజుపల్లిలో 1921 ఓట్లు పడ్డాయి.

సీతారాముల కల్యాణం

వర్ధన్నపేట : వర్ధన్నపేట పట్టణంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని శుక్రవారం శ్రీసీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు కలకోట గోపాలాచార్యులు, రామాచార్యులు, శ్రావణకుమారాచార్యులు, శేషం వెంకటరమణాచార్యులు ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించారు. ప్రతి ఏటా వర్ధన్నపేట పట్టణానికి చెందిన శిరువోలు వంశస్తులు ఆధ్వర్యంలో ఆనవాయితీ నిర్వహిస్తున్నారు. కల్యాణం అనంతరం శిరువోలు కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

మహబూబాబాద్ రూరల్ : శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామివారి మంగళాశాసనములతో శ్రీసీతాలక్ష్మణహనుమత్ సమేత శ్రీరామచంద్రస్వామి వారి తృతీయ వార్షికోత్సవ వేడుకలు మండలంలోని రెడ్యాలలో శుక్రవారం రాత్రి ప్రారంభమయ్యాయి. సర్పంచ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, విజయకాంత్ రెడ్డి, గ్రామస్తుల ఆధ్వర్యంలో మొదటి రోజు సామూహిక శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, మృత్సంగ్రహణ, అంకురారోపణ పూజలు జరిపి, తీర్థప్రసాద గోష్ఠి నిర్వహించారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి యాగశాలలో ద్వారతోరణ, ధ్వజస్తంభ ఆరాధన, కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ఠ, మూలమంత్ర యజ్ఞం, పూర్ణాహుతి, బలిహరణ పూజలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఆదివారం ఉదయం 11 గంటలకు శ్రీసీ తారామచంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవం జరుగుతుందన్నారు. సాయంత్రం స్వామివారి ఊరేగింపు నిర్వహిస్తామని, సోమవారం ఉదయం యా గశాలలో మహా సుదర్శన యాగము, మహాపూర్ణాహుతి, నవకలశ స్నపనం, చక్రస్నానం, మహా కుంభప్రోక్షణ, ఋత్విక్ సన్మానము, ఆశీర్వచనము, ఉత్సవ సమాప్తి జరుగుతుందని తెలిపారు. రెడ్యాల గ్రామంలోని ప్రజలందరిని అనుగ్రహించడానికి శ్రీ సీతారామచంద్రస్వామి వారు గ్రామంలోకి విచ్చేసి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తుందని, ప్రతిష్ఠ రోజును పురస్కరించుకుని నాలుగు రోజులు ఉత్సవాలు జరపాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.

రేపు సామూహిక సత్యనారాయణ వ్రతాలు

వరంగల్: హనుమకొండ ములుగురోడ్డు సమీపంలోని సప్త గురుధామంలో ఈనెల 3న ఉదయం 8 గంటల నుంచి మహాగణపతి హోమం, సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించనున్నట్లు శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపిచంద్ తెలిపారు. సామూహిక వ్రతాల్లో పాల్గొనే వారు సంప్రదాయ దుస్తులు ధరించి రావాలని గోపీచంద్ పేర్కొన్నారు.

మద్యం షాపును తొలగించాలి

- గ్రామస్తుల ఆందోళన

కమలాపూర్: మండలంలోని అంబాలలో గల మద్యం దుకాణాన్ని వెంటనే తొలగించాలని గ్రామస్తులు, కాలనీవాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మద్యం షాపు ఎదుట నిరసనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబాల ప్రధాన రహదారి సమీపంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం సేవించిన మందుబాబులు రోడ్లపై మల, మూత్ర విసర్జన చేస్తుండటంతో స్థానికంగా నివసించే మహిళలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రధాన రహదారి పక్కనే మద్యం దుకాణం ఉన్న కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, కొందరు మద్యం మత్తులో మహిళలపై అఘాయిత్యాలకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మద్యం దుకాణాన్ని ఎత్తి వేయాలని కోరుతూ ఆగస్టులో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశామని, స్పందించిన కలెక్టర్ మద్యం దుకాణాన్ని అక్కడి నుంచి తీసేస్తామని చెప్పారని హామీ ఇచ్చినట్లు చెప్పారు. కానీ ఇప్పటి వరకు తొలగించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మద్యం దుకాణాన్ని వెంటనే మరోచోటకు తరలించాలని కోరారు.



మద్యం షాపు ఎదుట ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

త్రయోదశ వార్షికోత్సవ పూజలు

గూడూరు : స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో శుక్రవారం త్రయోదశ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన జరిగి నేటికి 13 వసంతాలు నిండుకొని, 14వ సంవత్సరంలోకి మొదలైంది. ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ ఏపూరు రవీందర్‌రెడ్డి, కమిటీ ప్రతినిధులు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి ఆశీష్‌పాండ్యే, సతీష్‌పాండ్యే ఉదయం 5 గంటల నుంచి సుప్రభాత సేవతో పూజలు ప్రారంభించారు. 6 గంటల నుంచి కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసిన భక్తులచే సాయిబాబా విగ్రహానికి పాలాభిషేకం చేయించి, అర్చన పూజలు చేశారు. అనంతరం గొల్లగూడెంకు చెందిన చీర భిక్షపతి దంపతులు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు చెన్నబోయిన ఉప్పలయ్య, యాదగిరి, బాబూరావు, సాయిలు, శ్రీనివాస్‌గుప్త ఏర్పాట్లు చేశారు.


ఆలయంలో హారతి ఇస్తున్న అర్చకుడు

అనసూర్య ఆశయ సాధనకు పోరాడాలి


సమావేశంలో మాట్లాడుతున్న మండల వెంకన్న

కేసముద్రం : పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి బొమ్మనబోయిన అనసూర్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పోరాడాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు మండల వెంకన్న అన్నారు. శుక్రవారం మండలంలోని ధన్నసరిలో అనసూర్య సంతాప సభలో ఆయన మాట్లాడుతూ అనసూర్య ప్రజాసమస్యలు, మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేసిన నాయకురాలని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి కళావతి లింగ్యా, జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, బండారి ఐలయ్య, మైస శ్రీనివాస్, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు తిరుపతమ్మ, జానకీ, లక్ష్మక్క పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో..

మండల కేంద్రంలోని ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో అనసూర్య సంతాప సభలో రాష్ట్ర సహాయ కార్యదర్శి వారపు శ్రీధర్ మాట్లాడుతూ ఆమె పోరాటాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అంజయ్య, వెంకన్న, బండి రాజు, మంజుల, విజయ, నీల, లాలు పాల్గొన్నారు.

వరికొయ్యలు కాల్చితే నష్టాలు

రాయపర్తి: వరి కొయ్యలను కాల్చితే నష్టాలు తప్పవని ప్రముఖ పర్యావరణ ఉద్యమకారుడు రావుల భాస్కర్‌రావు తెలిపారు. మండల కేంద్ర శివారులోని పంట పొలాల్లోని వరికొయ్యలను కొందరు రైతులు కాల్చుతుండగా ఆయన అక్కడకు చేరుకుని రైతులతో మాట్లాడారు. వరికొయ్యలను నేల సంపదగా అభివర్ణించారు. వాటిని కాల్చితే భూమిలోని ఖనిజాలు, లవణాలు దెబ్బతిని భూసారం కోల్పోతుందని తెలిపారు. రెండు, మూడు పంటలు తీశాక వరికొయ్యలను కాల్చితే పంటల దిగుబడి రాకుండా చవిటి నేలలుగా మారిపోతాయని చెప్పారు. లవణాల సాంద్రత పెరుగుతుందని, ఖనిజాలు లేని భూమిగా మారుతుందని అన్నారు. నేల, వాయు కాలుష్యం తోపాటు సదరు భూముల్లో భవిష్యత్తులో పంటలు పండవని తెలిపారు. ప్రత్యామ్నాయంగా పంట పొలాల్లోనే నీరుపెట్టి కుళ్లిపోయేలా చేయాలని, తదనంతరం సూపర్‌ఫాస్ట్ చల్లితే కొయ్యలు త్వరగా కుళ్లిపోయి భూమికి జవసత్వాలు, సహజ ఎరువులు అందుతాయని చెప్పారు.


రైతులతో మాట్లాడుతున్న భాస్కర్‌రావు

కిష్టయ్య ఆశయాలను కొనసాగించాలి

నర్సంపేట: తెలంగాణ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ఆశయాలను కొనసాగించాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గుండాల మదన్‌కుమార్ కోరారు. పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో పోలీస్ కిష్టయ్య 14వ వర్ధంతి శుక్రవారం నిర్వహించారు. కిష్టయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మదన్‌కుమార్ మాట్లాడారు. రానున్న బహుజన రాజ్యంలో పోలీస్ కిష్టయ్య కుటుంబానికి తగిన గౌరవం కల్పిస్తామని, సహాయం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు బుర్రి సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాసాని రమేశ్, మహిళా కన్వీనర్ గాదం స్వప్న యాదవ్, నాయకులు ఒంటేరు రాములు, తనుపుల శ్రీకాంత్, వెండి కుమార్, నగేశ్, లక్కస్వామి, బస్సు అశోక్, మాధవి, భారతి, రాకేశ్, క్రాంతి, ముద్రబోయిన రాజు పాల్గొన్నారు.


కిష్టయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మదన్‌కుమార్, నాయకులు

కార్యకర్తల కృషి అభినందనీయం

రాయపర్తి: పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి యశస్వినిరెడ్డి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు చేసిన కృషి అభినందనీయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యానాయక్ తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం పాటుపడ్డారంటూ కార్యకర్తలకు, ఓటేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోవడంతో కార్యకర్తలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. ఎమ్మెల్యే అభ్యర్థి యశస్వినిరెడ్డి 20 వేల మెజార్టీతో గెలవడం, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సీఎం కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. యశస్వినిరెడ్డి మంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు సరికొండ కృష్ణారెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, పెండ్లి మహేందర్‌రెడ్డి, ఎనగందుల మురళి, మచ్చ నీలయ్య, కుంట రమేశ్, కుందూరు గోపాల్‌రెడ్డి, కిషన్, మూనావత్ రవి, మచ్చ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న హామ్యానాయక్

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

శాయంపేట : మండలంలోని పత్తిపాక రవీంద్ర భారతి పాఠశాలలో 2009–10 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు శుక్రవారం అపూర్వ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు అప్పటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకొని సంతోషంగా గడిపారు. అనంతరం వారికి విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నకిరబోయిన కుమారస్వామి, ఉపాధ్యాయులు శేషాద్రి మల్లయ్య, వీరగాని సత్యం, పసునూటి రమణయ్య, ఐరబోయిన భిక్షపతి, బండ నిరంజన్‌రెడ్డి, వైద్యుడు తిరుపతిరెడ్డి, కందగట్ల హరికృష్ణ, ఎర్ర రాకేష్‌రెడ్డి, ప్రకాష్, విద్యార్థులు శ్రీకాంత్, ప్రశాంత్, రమేష్, శృతి, దివ్య, గీత, మహేష్, సింధుజ, రజిత, రాజు, కిరణ్, శ్వేత, వెంకటేశ్, రజనీకర్, సరిత, సాయిరాం, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

4 నుంచి శివాలయ ప్రతిష్ఠాపన మహోత్సవం


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

దామెర: మండలంలోని వెంకటాపూర్‌లో ఈనెల 4వ తేదీన నుంచి 7వ తేదీ వరకు శివాలయ ప్రతిష్ఠాపన మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పున్నం సంపత్ శుక్రవారం తెలిపారు. ఆలయ ఆవరణంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గ్రామంలోని పురాతన శివాలయాన్ని దాతల సహకారంతో పునఃనిర్మించుకోవడం జరిగిందన్నారు. 4న గణపతి పూజ, పుణ్యహవాచనం, 5న యాగశాల, అంకురారోపణం, ధ్వజారోహనం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 6న నూతన ప్రతిష్ఠామూర్తుల అభిషేకాలు, జలాధివాసం, నవగ్రహ రుద్రహోమం, సామూహిక కుంకుమార్చనలు ఉంటాయన్నారు. 7న ఉదయం 8.49 గంటలకు యంత్ర ప్రతిష్ఠాపన, విగ్రహప్రతిష్ఠ, ప్రాణప్రతిష్ఠతో పాటు దిష్టి కుంభం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు అంకూస్, శ్రీనివాస్, సంపత్‌కుమార్, సదాశివుడు, కైలాష్, రాజు, రమేష్, రవీందర్, రాజ్‌కుమార్, రజినీకాంత్, బాబురావు, శ్రీధర్, రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: కాజీపేటలోని పలు ప్రాంతాల్లో ఈనెల 2న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని టీఎస్ ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ సాంబరెడ్డి తెలిపారు. సోమిడి, విద్యానగర్ కాలనీ, సెయింట్ ఆన్స్ స్కూల్, మార్కెట్ ప్రాంతాల్లో ఉదయం 8గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

బచ్చన్నపేట: ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనివ్వడానికి గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని మండల వైద్యాధికారి సిద్దార్థరెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను శుక్రవారం అందించారు. అనంతరం సిద్దార్థరెడ్డి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం యువతులకు వివాహం అయినప్పటి నుంచి ప్రసూతి అయ్యే వరకు అండగా నిలుస్తోందని తెలిపారు. వారికి అన్ని రకాల పరీక్షలు నిర్వహించి మందులను కూడా అందిస్తుందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. గర్భిణులు ఆయా గ్రామాల ఆశవర్కర్ల వద్ద పేర్లను నమోదు చేసుకోవాలని, ప్రతినెలా ప్రభుత్వ ఆస్పత్రిలోనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రవళి స్టెల్లా, సృజన, సూపర్‌వైజర్లు అన్నాంబిక, జంగయ్య, సిబ్బంది శ్వేత, బొడ్డు శ్రీనివాస్, లత, లలిత ఆశ వర్కర్లు పాల్గొన్నారు.